సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఫ్రెష్ వాటర్ ఫార్మ్‌ను సందర్శించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బిఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ విద్యార్థులు బలభద్రపురంలో గల కేంద్రీయ మత్స్య విద్యా సంస్థ (సి.ఐ.ఎఫ్.ఇ) ఫ్రెష్ వాటర్ ఫామ్‌ను సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు తమ క్షేత్ర సందర్శనలలో భాగంగా సి.ఐ.ఎఫ్. ఇ కు వెళ్లారు. సి.ఐ.ఎఫ్.ఇ సైంటిస్ట్ డాక్టర్ షామ్న , డాక్టర్ శోభ మరియు సాంకేతిక సిబ్బంది విద్యార్థులకు మంచి నీటి చేపల చెరువుల యాజమాన్య పద్ధతులు, సాగు విధానము, వివిధ రకముల మంచి నీటి చేపలు మరియు రొయ్యల సాగులో గల నీటి యాజమాన్య పద్ధతులు, చేప పిల్లల ఉత్పత్తి విధానాలు మరియు మాగూర్ చేప పిల్లల హేచరీ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ఫిషరీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె నరసింహమూర్తి, అధ్యాపకులు మహమ్మద్ అలీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఈ విధమైన క్షేత్ర సందర్శనల వలన విద్యార్థులు మరిన్ని కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫిషరీస్ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్సీ ఫిషరీస్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అభినందించారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో..
కాకినాడ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై
విచారణ చేయండి



కార్పొరేషన్ అవినీతి అధికారులలో టెన్షన్

- జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ కార్పొరేషన్‌లో అవినీతి విశ్వరూపంపై... తీగ లాగారూ..రూ.కోట్ల నిధుల మేత డొంక అల్లాడుతుంది

గడిచిన ఐదేళ్లలో కాకినాడ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి పాతికుపోయింది. పారిశుధ్యంలో ఉపయోగించే వస్తువుల కొనుగోళ్ల విషయంలో భారీగా అవినీతి,రూ600 కోట్లు వెచ్చించి చేపట్టిన 10 లేఔట్లకు సంబంధించిన అవినీతి డొంక ...నిబంధనలకు వ్యతిరేకంగా మడ అడవుల్లో 16 కోట్ల నిధుల వినియోగం తదితరవాటిపై విచారణ జరగనుంది..కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు 11అంశాలలో భారీగా అవినీతి చోటు చేసుకుందని నిధులు దుర్వినియోగం జరిగాయని విచారణ చేపట్టాలనిశనివారం జిల్లా కలెక్టర్‌ను కోరడంజిల్లాలో సంచలనంగా మారింది. ఈ భారీ అవినీతిపై ప్రజల్లో చర్చ ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ నేతృత్వంలో నిజాయితీ గల అధికారుల బృందంతో నిష్పక్షపాతంగా అవినీతిపై విచారణ జరగాలని, దోషుల అక్రమాల నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతూ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరులను అభినందిస్తున్నారు.

కాకినాడ,మేజర్‌న్యూస్ : గత వైసిపి ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు జరిగిన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ నిధుల్లో అవినీతి, దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరులు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టరేట్లో పాత్రికేయులతో కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కొందరు అధికారులతో కార్పొరేషన్, స్మార్ట్ సిటీ నిధులను ఇష్టానుసార రీతిలో దుర్వినియోగం చేశాడని, కాకినాడ నగర ప్రజలు తమ కష్టార్జితాన్ని పన్నుల రూపంలో కార్పొరేషన్‌కు చెల్లిస్తే వాటిని సక్రమంగా ప్రజలకు ఉపయోగపడే పనులు నిర్వహించకుండా కాసుల కక్కుర్తితో కాకినాడ నగర ప్రజల అవసరాలు తీర్చలేని పనులకు ఇష్టారాజ్యంగా నిధులను వినియోగించి కార్పొరేషన్, స్మార్ట్ సిటీ సంస్థలను తన జేబు సంస్థలుగా చేసి నిధులను దుర్వినియోగం చేశాడని పేర్కొన్నారు. కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. కాకినాడ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధుల దుర్వినియోగంపై మొత్తం 11 అంశాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ని కోరినట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.

గత ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కొందరు అధికారుల అవినీతిపై విచారణకు కోరిన 11 అంశాలు :

1.పేదలందరికీ ఇల్లు పథకం పేరుతో మడ భూములలో సుమారు 16 కోట్ల నగరపాలక సంస్థ, కూడా నిధుల దుర్వినియోగంపై విచారణ. 2.పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా కాకినాడ నగరానికి చెందిన 600 కోట్ల రూపాయలతో 10 లేఔట్లకు సంబంధించిన భూసేకరణపై, గ్రావెల్‌తో మెరక, రోడ్లు, గృహ నిర్మాణ పనులలో జరిగిన ఆవకతవకలపై విచారణ.

3.నగరపాలక సంస్థకు చెందిన సామాజిక స్థలాల ఆక్రమణలు, నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసిన పట్టాలపై, వాటిలో అక్రమ నిర్మాణాలపై విచారణ.

4.కాకినాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం నందు స్మార్ట్ సిటీ నిధులతో పూర్తి చేసిన పనులకు కార్పొరేషన్ సాధారణ నిధులు కూడా వెచ్చించి ఒకే పనులకు రెండుసార్లు రెండు రకాల బిల్లులను తీసుకున్న విధానంపై విచారణ.

5.గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిక్కో లబ్ధిదారులు జాబితాలో ఉన్న ప్రాధాన్యత

- తరువాయి 2లో..

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామచంద్రపురం,మేజర్‌న్యూస్:సీనియర్‌సివిల్‌జడ్జి కె.వెంకటేశ్వర రావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ క్యాంపుని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, ఫ్లూ జ్వరాలు ప్రభలు తాయని, దోమలను అరికట్టేందుకు ఎవరికి వారు చర్యలు తీసుకో వాలని అన్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హేమ సుధీర్ రోగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ రోగాలు బారిని పడకుండా ప్రజలు పరిశుభ్రంగా ఉంటూ తమ పరిసరాలను, ఇళ్లను, కూడాపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రోగులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా అనేక రకాలైన రోగ నిర్ధారణ పరీక్షలు ఉన్నాయి అన్నారు. తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను న్యాయమూర్తులు ఆవిష్కరించారు. అనంతరం రోగులకు న్యాయమూర్తులు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ సాయి ప్రసాద్ వాడ్రేవు ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ, లోక్ అదాలత్ సభ్యులు దోమ్మలపాటి సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపుకు వున్న విద్యుత్ మోటర్‌ని తొలగించాలి - దానే రాజు

ఎటపాక,మేజర్‌న్యూస్ : చేతిపంపుకు వున్న విద్యుత్ మోటర్‌ని తొలగించాలని అధికారులను కిష్టవరం గ్రామ కమిటీ అధ్యక్షులు దానే రాజు కోరారు.అల్లూరి సీతారామరాజుజిల్లా ఎటపాక మండలం కృష్ణవరం పంచాయతీలోని అపకవారి గుంపులో ఉన్న మంచినీటి చేతిపంపును తీసేసి అందులో మోటర్ బిగించి గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయానికి వాడుకుంటున్నారని, దీంతో గ్రామస్తులు మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ దృష్టికి, గ్రామ వార్డు సెక్రటరీ కి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా వారు పరిష్కరించిన పాపాన పోలేదని ఆయన అన్నారు. గ్రామస్తులు నీళ్ల బిందెలతో నిరసన తెలుపుతూ వారి యొక్క సమస్యను తెలియజేస్తున్నారని, ఈ నిరసనకు మద్దతుగా తెలుగుదేశంపార్టీతరుపునమద్దతు తెలుపుతు న్నానని, తక్షణమే ఈ మోటర్‌ను తీసేసి చేతిపంపును బిగించకపోతే స్థానిక సర్పంచ్ గ్రామ వార్డ్ సెక్రెటరీ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరుతున్నాని ఆయన అన్నారు.ఈయొక్క నిరసనకు తెలుగుదేశం పార్టీ నాయకులు చిచ్చుడి మల్లికార్జునరావు, బాలరాజు, కారం రవి, అపక సతీష్, రాజు, జుట్టిపాక కమల,అపక రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

దరఖాస్తులపై వెంటనే స్పందించి, గడువులోపు పరిష్కరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : మండల, మున్సిపల్ కార్యాలయాలకు వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులపై వెంటనే స్పందించి, గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అన్ని మండ లాల ఎంపీడీవోలు మున్సిపాలిటీ కమిషనర్లతో మండల, మున్సిపా లిటీ వారిగా అందిన దరఖాస్తులపై అధికారులు పరిష్కారానికి తిసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మండల, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలపై వెంటనే స్పందించి, తప్పని సరిగా గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. దరఖాస్తుకు సంబంధించిన సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోవడానికి గల కారణాలు స్పష్టంగా అర్జీదారునికి తెలియపరచాలన్నారు. డ్రైనేజీ, మురికి కాలువల్లో పూడికలు తీయించడం, పారిశుద్ధ్య కార్యక్రమాల సక్రమంగా నిర్వహించడ ంపైన దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేల తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. హౌసింగ్ నిర్మాణాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, ఇందుకు స్టేజ్ కన్వర్జేషన్ వివరాలు వారం వారం అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పే నాయక్, సీపీవో పీ త్రీనాథ్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీపీవో కె.భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాతాజీ సత్సంగ సమావేశాలు

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీవరప్రసాద్ బాబూజీ మహరాజ్ వారి పరమ అనుగ్రహముతో శ్రీ కాళీవనాశ్రమ పీఠాధిపతులు యోగిని శ్రీ చంద్రకాళీప్రసాద్ మాతాజీ ఈనెల3 నుంచి 6వ తేదీ వరకు అంబాజీపేటలో నిర్వహించనున్నట్లు శ్రీ బాబూ భక్త సమాజ్ నిర్వాహకులు తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలో వెదుళ్ళపల్లి లక్ష్మీనారాయణ,కాసు కామేశ్వరరావు, వాసవీ వైశ్య సంఘం కల్యాణ మండపంనందుసత్సంగ సమావేశలు జరగనున్నాయన్నారు. శనివారం సంకీర్తన, సుప్రభాతము, ప్రార్థన, పారాయణ, సంకీర్ణన, మాతాజీ అనుగ్రహ భాషణలు బొండాడ సురేంద్ర బాబురావు స్వగృహంలో జరిగాయి. 6వ తేదీన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, శ్రీ సద్గురుదేవుల పాద పూజ, మహా ప్రసాద వితరణలు జరుగుతాయన్నారు.

తల్లిపాలల్లో పోషకాలు

- బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

అంబాజీపేట, మేజర్ న్యూస్ : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో కాపు సామాజిక భవనంలో సీడీపీఓ వెంకటేశ్వరి అధ్యక్షతన తల్లిపాల ప్రాముఖ్యతపై బాలిం తలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత తుల్యమని పుట్టిన గంటలోపే ముర్రిపాలను శిశువుకు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. సీడీపీఓ వెంకటేశ్వరి మాట్లాడుతూ రెండేళ్ల వరకు తల్లిపాలు బిడ్డకు ఇస్తే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలల్లో పోషకాలు ఉండటం వల్ల బిడ్డ జీవితకాలం మంచి ఆరోగ్య స్థితిని పొందుతారన్నారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్లు వీఎస్పీ. మహాలక్ష్మి, ఎన్.వీరినమ్మల ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్య క్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, ఉప సర్పంచ్ సుం కర పేరయ్య నాయుడు, వార్డు సభ్యులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా రాజమండ్రి రైల్వే స్టేషన్

- తూర్పు రైల్వే స్టేషన్ వైపు పూర్తిస్థాయిలో అభివృద్ధి
- వచ్చే 50ఏళ్లను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక
- 2027పుష్కరాల నాటికి పనులు పూర్తిచేయాలని కోరాం
- రైల్వే అధికారులతో సమావేశ అనంతరం మీడియాతో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమండ్రి రైల్వే స్టేషన్‌ని వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. రైల్వే డీఆర్ఎం నరేంద్రపాటిల్,ఇతర రైల్వే అధికారులతో రాజమండ్రిలో శనివారం సమావేశమై దాదాపు రెండు గంటలపాటు చర్చించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తదితరు లు పాల్గొని సూచనలు,విజ్ఞప్తులు చేసారు.అనంతరం ఎంపీ పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూరాజమండ్రి స్టేషన్ అభివృద్ధికి సంబంధించి తాము ఏంఆకాంక్షిస్తున్నామో అన్నిఅంశాలను డిఆర్ఎంతో చర్చించా మన్నారు. అధికారులు వేసిన ప్లాన్లతో పాటు తమ వైపు నుంచి కూడా సూచనలు తీసుకున్నారన్నారు.ప్రస్తుతంరోజువారీ 32వేల నుంచి 33 వేల మంది ప్రయాణికులు వస్తున్నారని అంచనా ఉందని,రాబోయే 40,50సంవత్సరాల్లో రోజువారీ 95వేలమంది నుంచి లక్ష మంది ప్రయాణికులు వస్తారన్న అధికారుల అంచనాకు అనుగుణంగా ఈ స్టేషన్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాలన్నసంకల్పంఉందని ఎంపీ పురందేశ్వరి చెప్పారు.స్టేషన్ ఆధునికీకరణ మాత్రమే కాకుండా ఇక్కడకొచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు.పైన ఒక ప్లాజా,అందులో వెయిటింగ్ రూమ్స్, అలాగే మొత్తం అన్ని ప్లాట్ ఫార్మ్ కి కనెక్టివిటీ ఉండేలా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు వస్తాయని ఆమె సూచించారు. పెరుగుతున్న రాజమండ్రి సిటీ చూస్తే మొత్తం తూర్పు రైల్వే స్టేషన్ వైపు ఉందని, అక్కడ వంద అడుగుల రోడ్డుతో పాటు అనుసంధానంగా,రెండురోడ్లుకూడా ఉన్నాయని అందు చేత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని తూర్పు వైపు అభివృద్ధి చేయడం గురించి చర్చించినట్లు ఆమె చెప్పారు. 2027పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు పూర్తిచేయమని కోరినట్లు ఆమె తెలిపారు. కొవ్వూరు, అనపర్తి స్టేషన్లో మరికొన్ని రైళ్లు ఆపాలని కోరామన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని ఢిల్లీలో కల్సి సమస్యల గురించి చర్చించిన వెంటనే స్పందించి, అధికారుల బృందాన్ని పంపిస్తానని, మీ ఆలోచనలుతెలియజేయాలని అక్కడ మీరంతా ఎలా కావాలనుకుంటారో చెబితే వాటిని ఆమోదిస్తానని చెప్పారని ఆమె వివరించారు. అందుకే ముందుగా రైల్వే మంత్రికి ధన్యవాదాలు చెబుతున్నట్లు ఆమె తెలిపారు. సానుకూల వాతావరణంలో జరిగిన సమావేశంలో తాము చెప్పినవాటికి డిఆర్ ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. డిఆర్ఎంకి, వారి బృందానికి కూడా ధన్యవాదాలు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. డిఆర్ ఎం నరేంద్ర పాటిల్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేల సూచనలు తీసుకున్నామని, అన్నింటినీ క్రోడీకరించి, రాజమండ్రి స్టేషన్‌ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

రైల్వే స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామన్నారు. రాజమండ్రి రోడ్డు కమ్ రైలు వంతెనపై భారీ వాహనాలు నిషేధించమని జిల్లా అధికారులకు స్పష్టంగా చెప్పామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైల్వే, మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధిచేస్తామని వివరించారు.

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనేక రకాల ముడిసరుకుల దిగుమతి దృష్టిలో ఉంచుకుని బిక్కవోలు రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలని కోరగా, డిఆర్ ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్‌వోబీఏర్పాటు చేయాలనీ కోరగా,సాను కూలంగా స్పందించారని చెప్పారు. ఇందుకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడానికి కృషి సాగిస్తామని చెప్పారు.

రజనీకుమార్‌ను పరామర్శించిన టిడిపి నాయకులు

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : రాజమండ్రిలో జరిగిన నక్కా రజనికుమార్ సీఐ భార్య సుశృత ప్రియదర్శిని సంతాపసభ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని రజనికుమార్ ను పరామర్శించి ఆమె చిత్రపాటం వద్ద నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఉమ్మడితూర్పు గోదావరి జిల్లాజడ్పీ మాజీ చైర్మన్ పి.గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు, ముచర్ల సాయి, పెండ్రా రమేష్, నక్కా సునీల్,పెదపూడి శ్రీను,శేరు శ్రీను, నిమ్మకాయల శేషు తదితరులు ఉన్నారు.

వరద ముంపు బాధితులకు బియ్యం పంపిణీ

అంబాజీపేట,మేజర్న్యూస్ : వరద తీవ్రత వల్ల ముంపునకు గురైన 18 మంది బాధిత కుటుంబాలకు అంబాజీపేట శివారు స్త్రీల ఆస్పత్రి వద్ద బియ్యంను శనివారం పంపిణీ చేశారు. సచివాలయం-2లో 13, సచివాలయం-3లో ఐదుగురు బాధితులకు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వర రావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, సుంకర బాలాజీలు అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం. కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు ఎం.వి.రమణ, కోమలి, స్థానికులు పితాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరదబాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

అల్లవరం, మేజర్ న్యూస్ : బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లిపాలెం నందు వరద బాధితులకు "తాళ్ల సరస్వతి - ముత్యాలు సేవా సంస్థ" గోడి వారి సహకారంతో శనివారం నిత్యవసర సరుకులు కిట్లును రిటైర్ ఐఆర్ఎస్ తాళ్ల సత్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గునిశెట్టి చినబాబు, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, చింతా బాబ్జి, అడపా శ్రీను, నాతి శ్రీనివాసరావు, మొయిల గణపతి, బొంతు శ్రీను, జల్లి శ్రీనివాసరావు, కారడి లక్ష్మణరావు, బస్వాని వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పురాతన వృక్షాల సంరక్షణే లక్ష్యం

- రిలయన్స్ ప్రతినిధులతో విసి మురళీకృష్ణ సమీక్ష

కాకినాడ,మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం యూనివర్శిటీలోని పెద్ద వృక్షాలను సంరక్షించేందుకు మరియు నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై రిలయన్స్ ప్రతినిధులతో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ సమీక్ష నిర్వహించి పురాతన వృక్షాలను సందర్శించారు. ఈ సమీక్షలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ తోపాటు రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాధ్, చీఫ్ ఇంజనీర్ ప్రొ. వి.శ్రీనివాసులు, పూర్వ విద్యార్థి ప్రొ.బి.ఆర్.ఫణికుమార్, రిలయన్స్ కాకినాడ అసెట్ టెక్నికల్ హెడ్ వేణుగోపాలరాజు, సిఎస్ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఇన్‌ఛార్జిఉపకులపతిప్రొ. కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ మాట్లాడుతూ వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా యూనివర్శిటీలోనిపురాతన వృక్షాలను సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలోని అతి పెద్ద వృక్షాలను ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అందంగా తీర్చిదిద్ది అనుబంధ కళాశాలలకు ఆదర్శంగా చూపిస్తామన్నారు.

తద్వారా అనుబంధ కళాశాలల్లోని ఏదైనా పురాతన వృక్షాన్ని జెఎన్‌టియుకె నమూనాలో తీర్చిదిద్దేలా సహకరిస్తామన్నారు.జెఎన్‌టియుకెయూనివర్శిటీని గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు నీటి పునర్వినియోగం, హెరిటేజ్ వృక్షాల పరిరక్షణకు నమూనాలు రూపొందించేందుకు రిలయన్స్‌సంస్థసహకారం తీసుకుంటున్నామన్నా రు. వృక్ష సంపదను సంరక్షించేందుకు గాను రిలయన్స్ సంస్థకు ప్రతిపాదనలు పంపించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. అనంతరం యూనివర్శిటీలోని పరీక్షల విభాగం, అలూమ్ని ఆడిటోరియం, హాస్టల్ రోడ్, ఓల్డ్ ఆడిటోరియం మరియు నక్షత్ర వనం వద్ద గల పురాతన వృక్షాలను రిలయన్స్ ప్రతినిధులతో కలిసి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ మరియు అధికారులు సందర్శించారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ,ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్,ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు,ఏఈఈలు సిహెచ్.సన్నీ ఫ్రాన్సిస్, బి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ క్లాస్‌లో రాణించిన డిఎడ్ కళాశాల విద్యార్థులు

రంపచోడవరం,మేజర్న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ శిక్షణా కళాశాలలో2022-24బ్యాచ్ విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో రాణించారు. 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 36 మంది ఫస్ట్ డివిజన్‌తో ఉత్తీర్ణత సాధించారు. 2 సంవత్సరాలఉపాధ్యాయ శిక్షణఫలితాలలో కళాశాల ప్రథమ స్థానం కుంజం దివ్య 2,800 మార్కులకు 2,549 మార్కులు సాధించిది. రెండో స్థానం నర్సీ శివ 2,510 మార్కులు, మూడో స్థానం మడి పోసిబాబు 2,504 మార్కులు, నాల్గవ స్థానం సోడే గణేష్, మిర్తివాడ సాయి పుష్పలత 2,489 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం చినబాబు 36 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను అభినందించడం జరిగింది. అలాగే ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, గిరిజనసంక్షేమశాఖడిప్యూటీ డైరెక్టర్ డిఎడ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కాగా డిఎడ్ కళాశాలలో మంచి ఫలితాలకు కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ చినబాబు, కళాశాల సిబ్బంది జి.భాస్కర్ రావు, జె.వెంకట లక్ష్మి, ఎం.సామ్రాజ్యం, కారం బాపిరాజు దొర, డి.అపర్ణ కుమారి, కె.పోతురాజు, వి. రాజ్ సిద్ధార్థ, పి.లక్ష్మణ రెడ్డిలను ఐటీడీఏపీవో కట్టా సింహాచలం అభినందించారు. అదే విధంగా రాబోయే బ్యాచ్‌లు ఉన్నత ఫలితాలు సాధించుటకు కృషి చేయవలసిందిగా సూచించారు.

అన్ని వర్గాల ప్రజలకు న్యాయమే మా లక్ష్యం

జగ్గంపేట, మేజర్న్యూస్ : కులాలతో కంపు కొట్టి, దోపిడీమయం అయిపోయిన ఈ సమాజాన్ని మా వంతుగా ఎంతో కొంత చైతన్యం చేసి అన్ని కులాల, మతాల, వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నదే మా లక్ష్యం అని సర్వజన సమాజ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ పేర్కొన్నారు. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, పూలే కాన్‌షీరామ్ ఆశయాలు ఇవే, అన్ని కులాలకు రాజ్యాధికారంలో స్వతంత్ర భాగస్వామ్యం కావాలి, అన్ని కులాల వర్గాల ప్రజలను రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యలను చేయాలి, ఇదే మా లక్ష్యంఅన్నారు. కులం అనేది ఈ దేశానికి పట్టిన ట్రీట్మెంట్ లేని అతిపెద్ద జబ్బు, ఇది పోవాల్సిందే లేకపోతే ఎప్పటికైనా మన సమాజం నాశనం అయిపోతుందన్నారు. కులరహిత సమసమాజ స్థాపన జరగాలి, లేకపోతే ఈ అవినీతి దోపిడీ ఆగదు, అన్ని కులాల, మతాల, వర్గాల ప్రజలకు ఏ సమస్య వచ్చినా, మా దగ్గరకు రండి మా వంతు సహాయం చేస్తాం, మేమెప్పుడూ న్యాయం పక్షమే తప్ప కులం పక్షం కాదుఅనితెలిపారు.అలాగేనియోజకవర్గంలోని రామేశ్వరం మెట్ట, క్వారీ ఇంగు మైనింగ్ పేరుతో, ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ఉన్నారు, పర్యావరణాన్ని విచ్చలవిడిగా నాశనం చేస్తూ ఉన్నారు, ఇది చాలా ప్రమాదం, ఈ తవ్వకాలకు మేము వ్యతిరేకం కాదు, చట్టపరంగా, నామ్స్ ప్రకారం తవ్వండి, ప్రభుత్వం దీనిపై స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి అని సర్వజన సమాజ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ డిమాండ్ చేశారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈపీడీసీఎల్ ఎస్ఇ తిలక్ కుమార్

కాకినాడ, మేజర్న్యూస్ : సాధారణ బదిలీలో భాగంగా విశాఖపట్నం కార్పొరేట్ ఆఫీస్ ఏపీ ఈపీడీసీఎల్‌లో ఎస్ఇగా పనిచేస్తున్న కె.తిలక్ కుమార్ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నూతన ఈపీడీసీఎల్ ఎస్ఇగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శనివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి,డిఆర్ఓ డి.తిప్పే నాయక్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో కాకినాడ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై విచారణ చేయండి

1పేజి తరువాయి

క్రమంలో ఉన్న అర్హులను తప్పించి అనర్హులకు కేటాయించిన మార్పులు చేర్పులుపై విచారణ.
6.రూ.160 కోట్లతో సురేష్ నగర్ పార్క్ టిడిఆర్ బాండ్లపై విచారణ.7. దుమ్ములపేట ప్రాంతం నందు 251 కోట్ల రూపాయల ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణ భూసేకరణపై విచారణ.8. 2019 నుండి 2024 వరకు కాకినాడ నగర పరిధిలో మంజూరు చేసిన టిడిఆర్ బాండ్ల పై విచారణ.9. ఆర్టీవో ఆఫీస్ రోడ్లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు లో నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి కేటాయించిన 4 కోట్ల రూపాయల నిధులు దుర్యోగంపై విచారణ.10.సుమారు 6 కోట్ల రూపాయలతో జగన్నాధపురం ఎన్టీఆర్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులుపై విచారణ.
11.శానిటేషన్‌కు సంబంధించిన సామాగ్రి కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ.కాకినాడ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధుల దుర్వినియోగంపై మొత్తం 11 అంశాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌ని కోరినట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నురుకుర్తి వెంకటేశ్వరరావు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాచవరం పంచాయతీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా విజ్ఞానంతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సంపూర్ణ ఆరోగ్య సమాజం కోసం న్యాయవ్యవస్థ పనిచేస్తుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గౌరీ శంకర్రావు, స్పెషల్ మెజిస్ట్రేట్ పి.వి.ప్రసాదరావు లు అన్నారు. జ్యుడీషియల్ విభాగంలో ఒకవైపు ప్రజలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ సౌజన్యంతో జిల్లా కోర్టు ఆదేశాల మేరకు మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు,ఉచిత వైద్య శిబిరమును శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువురు న్యాయమూర్తిలు మాట్లాడుతూ న్యాయం అందించడం, మరోవైపు మెరుగైన విద్య, సంపూర్ణ ఆరోగ్యం అందించడం కోసమే న్యాయ వ్యవస్థ పని చేస్తుందని, సమాజంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సుఖ సంతోషాలతో జీవిస్తారని, సంతోషంగా జీవించేవారు అక్రమాలు,అన్యాయాలు, గొడవలు వైపు కన్నెత్తి చూడరన్నారు. న్యాయం, చట్టం పరిధులలో నడుచుకునేవారు న్యాయస్థానాలవైపు రావాల్సిన అవసరంలేదన్నారు. న్యాయమైన విద్య, సంపూర్ణ ఆరోగ్యం లోపించిన వారే తమ పరిధులు దాటి అసాంఘిక కార్యక్రమాల వైపు మరులుతారని, అటువంటి వాటిని అరికట్టేందుకే విద్య,సంపూర్ణ ఆరోగ్య సమాజం నెలకొల్పేందుకు మరో కోణంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుందన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని, అలాగే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆడ, మగ శిశువులలో భేదం వద్దని, ఇరువురిని సమాన స్థాయిలో పెంచితే భవిష్యత్తు తరాలు బాగుంటాయన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా విజ్ఞానంతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం అమలాపురం ఏరియా ఆసుపత్రి వైద్యులు రమ్య, విజయ్ కుమార్ లు రోగులను పరీక్షించి,ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. న్యాయమూర్తుల చేతుల మీదుగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, ఉప సర్పంచి సుంకర పేరయ్య నాయుడు, వార్డు సభ్యులు కొర్లపాటి వెంకటేశ్వరరావులు న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ భాస్కర్ శాస్త్రి,ఎం.ఎం.షరీఫ్, స్థానిక పీహెచ్సీ వైద్యులు కె.ఎన్. శ్రీనివాస్, వైద్య సిబ్బంది, స్థానికులు కొల్లూరి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు సిపిఆర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో 'సెవ్ ద పీపుల్' ఆర్గనైజేషన్ ఫౌండర్ ఎస్. సుధీర్ ఆధ్వర్యంలో కాకినాడ ఆపోలో హాస్పిటల్‌కు చెందిన వైద్యులతో సిపిఆర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్‌కు చెందిన వైద్యనిపుణులు డా॥ యమ్.భువనాంజలి సిపిఆర్ చేసే విధానం, సిపిఆర్ ఆవశ్యకతను వివరించారు అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆపోలో హాస్పిటల్‌కు చెందిన వైద్యనిపుణులు డా॥ యమ్.భువనాంజలి విచ్చేసి, విద్యార్థినులకు సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు అని తెలిపారు. ఈ పద్ధతిలో వేరేవేరే స్టేజస్ ఉన్నాయని ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్న 'సేవ్ దఫీపుల్' ఫౌండర్ సుధీర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా॥ భువనాంజలి, ఎంబిబిఎస్, డిఈఎం సిపిఆర్ చేసే విధానంలో వివిధ పద్ధతులను వివరించారు. అందులో ప్రథమంగా ఎవరైతే హార్ట్‌స్ట్రోక్ వల నిస్పృహగా చలనం లేకుండా పడివున్నారో వారిని గుర్తించి సిపిఆర్ మొదలుపెట్టాలని ఆమె సూచించారు. వ్యక్తికి స్పృహ వుందాలేదా శ్వాస తీసుకుంటున్నారా లేదా గుర్తించలేకపోయినట్లయితే రొమ్ము మధ్య ఎముక కింద భాగంలో చాతి మీద ఒక చేయ్యిపెట్టి, మన శరీరం బరువు మొత్తం పడేలా, 30 సార్లు ఒత్తాలి అని ప్రాక్టికల్‌గా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి సేవ్ దపీపుల్ ఫౌండర్ ఎస్.సుధీర్, వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

యుసిఇకె & ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ప్రారంభం

కాకినాడ,మేజర్న్యూస్: జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం యూనివర్శిటీకాలేజ్‌ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యుసిఇకె)ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసిఈ)విభాగంఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ) స్టూడెంట్ బ్రాంచ్, జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కాకినాడ(బ్రాంచ్ కోడ్-ఎస్‌టిబి 60222795)ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు విచ్చేయగా గౌరవ అతిథి వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.యు.వి.రత్నకుమారి వేదికనలంకరించారు. ప్రారంభోత్సవకార్యక్రమానికిఈసిఈవిభాగాధిపతి డా.బి.లీలా కుమారి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. సందర్భంగా ప్రొ.ఎన్.మోహన్‌రావు విద్యార్థులు తమ ప్రస్తుత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ దోహదపడుతుందన్నారు. ఇటువంటి స్టూడెంట్ బ్రాంచ్‌ల ద్వారా విద్యార్థులతో పాటు కళాశాలకు కూడా పలు ప్రయోజనాలు ఉంటాయని, ముఖ్యంగా ఎన్‌బిఏ గుర్తింపునకు స్టూడెంట్ బ్రాంచ్‌లు చేపడుతున్న కార్యక్రమాల ద్వారా మెరుగైన స్కోర్ లభిస్తుందన్నారు. వివిధ సాంకేతిక అంశాలు, ఇంటర్వ్యూ స్కిల్స్, నైపుణ్యాభివృద్ధి అంశాలను మెరుగుపర్చుకునేందుకు ఐఈఈఈ ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి.రత్నకుమారి మాట్లాడుతూ స్టూడెంట్స్ బ్రాంచ్‌లను ఏర్పాటుచేసుకోవడం ద్వారా ప్రస్తుత తరుణంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలను నేర్చుకోవడంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చునన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన "పిల్లి" దంపతులు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి వారితో భేటి అయ్యి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఇందులో ప్రధానంగా సముద్రతీర ప్రాంతంలో ఉన్న కోరమండల్, జెమిని, అదాని విల్మర్ తదితర పరిశ్రమల వలన చుట్టు ప్రక్కల గ్రామాలలో నివాసం వుంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అనారోగ్య సమస్యలను వివరించారు. కొన్ని పరిశ్రమల యాజమాన్యం చుట్టూ ప్రక్కల గ్రామాలలో అతి తక్కువ ధరలకు భూములు కొనుక్కుని పరిశ్రమలలో ఉపాది కల్పిస్తామని చెప్పి ఒరిస్సా, జార్ఖండ్, బీహార్ వాసులను నుండి పనులకు తీసుకుంటూ స్థానికంగా ఉన్న ప్రజలను మోసం చేసిందని తెలిపారు. అలాగే గత 12ఏళ్ల నుండి నియోజక వర్గంలోని రమణయ్య పేట, వాకలపూడి, వలసపాకల, చీడిగ, ఇంద్రపాలెం, తూరంగిగ్రామపంచాయతీలకు గత 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉండడం వలన ఆయా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని, కాకినాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న42,48 డివిజన్‌లు విలీనం అయినా వాటికి ఎన్నికలు లేకపోవడం వలన ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతూనే ఉన్నాయని దీనిపై తగు నిర్ణయం తీసుకుని ఎన్నికలు జరిపించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రులను, అధికారులనుఈ సమస్యలపై పర్యవేక్షించమని ఆదేశాలు జారీ చేశారు.

సంకల్పం ఆధ్వర్యంలో ఆపరేషన్ వానర ప్రారంభం

కాకినాడ,మేజర్న్యూస్: సంకల్పం సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నుండి ఆపరేషన్ వానర పేరుతో సరికొత్త కార్యక్రమం ప్రారంభించబోతున్నారు.ఇప్పటివరకు సంకల్పం ఆధ్వర్యంలో'అక్షరం - ఆరోగ్యం - ఆనందం' నినాదంతో విద్య అందరికీ అందాలి అనే ఆశయంతో నిరుపేద విద్యార్థులను చదివించడం, అనారోగ్య సమస్య వస్తే పేదవానికి అందనంతఎత్తులోఉంటున్న వైద్య ఖర్చులను భరించలేని వారికి సహాయం అందించి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడం, ప్రజలందరూ సంపూర్ణ అక్షరాస్యతకలిగిసంపూర్ణ ఆరోగ్యవంతు లుగా ఉండగలిగి ప్రజలందరూ ఆనందంగా ఉండడమే లక్ష్యంగా అక్షరం - ఆరోగ్యం - ఆనందం అనే నినాదంతో ఏర్పడిన సంస్థ సంకల్పం.ఇప్పుడు సంకల్పం సరికొత్త ఆలోచనతో భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండే విధంగా నేల తల్లిని రక్షించుకునే క్రమంలో పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరమైన అడవులను పెంపొందించడం, తద్వారా అడవులలో పండ్ల మొక్కలను నాటి వాటిని విస్తరింపజేసి సంరక్షించడం ద్వారా పక్షులకు అడవిలో నివసించే ఇతర జీవాలకు ఆహారం అందించేందుకు నడుం కట్టింది. అఖిల హరిత సంకల్పంలో భాగంగా " ప్రాజెక్టు వానర" పేరున ప్రకృతితో ప్రపంచాన్ని, నేల తల్లిని సంరక్షించే విధంగా మరియు రైతులకు ఇబ్బందిగా మారిన కోతులు, అడవి జంతువులకు అడవిలోనే ఆహారం అందించే దిశగా "ప్రాజెక్టు వానర" ఆదివారం రౌతులపూడి మండలంలో అటవీ ప్రాంతంలో ప్రారంభించబోతోంది.అత్యంత ప్రాముఖ్యత కలిగినఈప్రాజెక్టువా నర కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా అటవీశాఖ అధికారిణి భరణి, ఏలేశ్వరం రేంజ్ అటవీశాఖ అధికారి దుర్గ రామ్‌ప్రసాద్, సెక్షన్ అధికారినాగేశ్వరావు తదితర అధికారులను ఆహ్వానించామని అధికారులందరూ హాజరవుతారని సంకల్పం సభ్యులు తెలిపారు.ఈ మహోన్నతమైన నేల తల్లిని కాపాడుకునే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని సంకల్పం సంస్థ వ్యవస్థాపక సభ్యులు యడ్ల ప్రసాద్ పిలుపునిచ్చారు.

పొలంబడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి అధ్యక్షతనపొలంబడి శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు .ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలోని నిర్వహించిన పొలంబడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి రైతులకు బాలెట్ బాక్సు పరీక్ష నిర్వహించారు. దీని ద్వారా రైతులకు వ్యవసాయంపై ఎంతవరకు అవగాహన ఉన్నది అనేది తెలుసుకోవడం కోసం పలు పరీక్షలు నిర్వహించారు అలాగే సుడోమోనాస్, బాక్టీరియా నాశిని ద్వారా విత్తన శుద్ధి, రూట్ డిప్పింగ్ మెతడ్‌లో నారు శుద్ధి చేయడం గురించి డెమో రూపంలో వివరంచడం జరిగింది.

మోతాదు:1కేజి విత్తనానికి 8-10 గ్రాములు లేదా పిచికారి విధానంలో ఒక ఎకరానికి 1 కేజి సుడోమోనాస్‌ను వినియోగించాలి అని తెలిపారు. తద్వారా వేరు కుళ్ళు, కాండం కుళ్ళు, మాగుడు తెగులు మరియుఅగ్గితెగుళ్లను నియంత్రించవచ్చని తెలిపారు. కావలసిన రైతులు తమగ్రామాల్లోని రైతు సేవా కేంద్రా నికి వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ అలాగే ఉద్యానవన సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలు ఏర్పాటు

సామర్లకోట,మేజర్న్యూస్ : హుస్సేన్‌పురం గ్రామంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల ప్రకారం గ్రామ పంచాయతీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుమరియు జనసేనపార్టీ కార్యకర్తలు పంచాయతీ భవనంలో శనివారంఏర్పాటు చేసారు.అలాగే మొట్టమొదటిసారిగా ఇన్ లైన్ క్లోరినేషన్ టాబ్లెట్ సిస్టమ్ ద్వారా మంచినీటి ట్యాంకును క్లోరినేషన్ చేసే కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లా బుజ్జి, కోట అప్పారావు, చల్లా వెంకటరమణ , పలివేల చంద్రశేఖర్, తలారి శ్రీను, గుడాలగణేష్, పుప్పాల సాయి కృష్ణ, నొక్కి రమణ, కాకి శ్రీనివాస్, బుంగ బాలరాజు,కాకరపల్లి లోవరాజు,పంచాయతీ సెక్రెటరీ కర్రీ శ్రీనివాస్,వెల్ఫేర్ ఆఫీసర్ వింజమూరి ఆచార్య ,తదితరులు పాల్గొన్నారు.

నందంపూడిలో 18 వరదబాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ

అంబాజీపేట,మేజర్న్యూస్ : వరద తీవ్రత వల్ల ముంపునకు గురైన 18 మంది బాధిత కుటుంబాలకు మండలమలోని నందంపూడిలో బియ్యంను శనివారం పంపిణీ చేశారు. బాధితులకు జనసేన నాయకులు కొర్లపాటి గోపి, కొప్పినేడి ఈశ్వరరావు, టిడిపి నాయకులు కేతా అర్జునుడు, మిద్దెల శ్రీను, పితాని ఈశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఈనెల తొమ్మిదో తేదీనప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని గిరిజన తెగల సమక్షంలోప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికట్ట సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఈనెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరంసబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ అన్ని గిరిజన తగలగిరిజనులతో,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ అసలు గిరిజనతెగలుఏమికోరుకుంటున్నది, గిరిజనుల అభిప్రాయాలను అదేవిధంగా ఆర్థికసమస్యలనుముందుగా తెలుసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన తెగల్లో బేధాభిప్రాయాలు లేకుండా పార్టీలకు అతీతంగాప్రపంచఆదివాసిదినోత్సవంఘనంగా నిర్వహించుకోవచ్చు అని, అదేవిధంగా అందరూ సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. గిరిజన తెగల కుల పెద్దలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఒక్కొక్క తెగ నుండి ఇద్దరు నాయకులను ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజు వేదిక పైకి ఆహ్వానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజనుల సమస్యలతో వచ్చినప్పుడు ఇప్పుడైనా కళ వచ్చేనే ఆయన తెలిపారు. అదేవిధంగా గిరిజన ప్రాంత అభివృద్ధికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తోడ్పాటు ఇవ్వాలని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనుల అభివృద్ధి కొరకు ఒక మిషన్ ప్లాన్ తయారుచేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని గిరిజన సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన తెగల సమస్యలు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కత్తుల ఆది రెడ్డి మాట్లాడుతూ ఏడు తెగలకు సంబంధించిన గిరిజన సంస్కృతి అ సాంప్రదాయాలకు సంబంధించిన సామాన్లు భద్రపరచుకునేందుకు ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని బి.వరప్రసాద్ తెలిపారు. గిరిజన తెగలకు సంబంధించిన పెద్దలను ఆహ్వానించి సన్మానాలు చేయాలని తెలిపారు. గొర్లె బాలాజీ బాబు మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ శిక్షణ పొందుతున్న గిరిజన విద్యార్థులను కూడా ఆహ్వానించాలని వరదల్లో కొట్టుకుపోయిన వారిని రక్షించిన వారిని కూడా ఆహ్వానించాలనిఅదేవిధంగా గిరిజన విద్యార్థులు ఆటల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని కూడా ఆహ్వానించాలని ఆయన తెలిపారు. కె.ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈజిసిలోని ఏడు గిరిజన తగలతో ప్రపంచఆదివాసి దినోత్సవం ఘనముగా నిర్వహించాలనిగిరిజన ప్రాంతంలోని గిరిజనులకు నిర్వహించాలని రోడ్లు, విద్య వైద్యం కాలువలపై వంతెనలు కలవట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు.గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని అదేవిధంగా టూరిజం ప్రాంతంలోని టూరిస్టులు ఎక్కడికి పడితే అక్కడ ప్లాస్టిక్ వాడేసి పారేస్తున్నారని ప్లాస్టిక్ వాడకాన్ని ఆయన కోరారు. లక్కుండ రవికుమార్ మాట్లాడుతూఆదివాసి గిరిజన సమస్యలు పరిష్కరించాలని, ప్రతి మండలంలోని ఆదివాసి దినోత్సవం నిర్వహించే విధంగాతగుచర్యలుతీసుకోవాలనిఆయనతెలిపారు.లండ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని హాజరయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలనిఆయనఅన్నారు.సమర్తకృష్ణమాట్లాడుతూ ఆదివాసులకు గిరినజ చట్టాలు అమలుపరచుటకు ఒక ఆదివాసి భవనం ఏర్పాటు చేయాలని అన్నారు.లోత రామారావు మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గ్రామస్థాయిలో తీసుకొని వెళ్లి గిరిజన సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా గిరిజన చట్టాలు పరిరక్షించే విధంగా పాటుపడాలని అన్నారు. కెఆర్‌పి కుమార్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు,సాహిత్యాలు ప్రదర్శించే విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులు అందజేయాలని అన్నారు. వేదుళ్ళ లచ్చిరెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసిదినోత్సవానికిఅన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు హాజరయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలనిఅదేవిధంగా రోడ్లు విద్యా వైద్యము, త్రాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులను హాజరయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. గిరిజన సంఘాలకు సంబంధించిన పెద్దల పేర్లు ఫోన్ నెంబర్లు అధికారులు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. అదేవిధంగా గిరిజన సమస్యలు పరిష్కరించే విధంగా లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కిందుకూరి లక్ష్మణరావు మాట్లాడుతూఏజెన్సీలోని గిరిజనులు బేధ భావాలు లేకుండా అన్ని గిరిజన తెగలు కలిసికట్టుగా అధికారుల వద్దకు వెళ్లి మన సమస్యలు పరిష్కరించుకునే విధంగాఅందరం ముందుకు సాగాలని ఆయన అన్నారు.గొర్లె చిన్న నారాయణరావు మాట్లాడుతూ గిరిజన సమస్యలు పరిష్కరించే విధంగా చర్చ వేదికలు ఏర్పాటు చేయాలని. గిరిజన చట్టాలు పక్కగా అమలు చేయాలనిఆయనకోరారు. న్యాయవాది సత్య ప్రసాద్ మాట్లాడుతూ భూ సమస్యలు. భూ ఆక్రమణలు, పిసా యాక్టు ద్వారా గ్రామాలలో కుల సర్టిఫికెట్లతోపాటు గ్రామ సమస్యలు పరిష్కరించే విధంగా పిజ్జా చట్టం అమలయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. కరక వెంకటరమణ మాట్లాడుతూ వైరా వారం ఎగువ ప్రాంతంలోనిటీచర్లకొరతఉందనిటీచర్లను నియమించాలని.అదేవిధంగా మారుమూల గ్రామాలకు రోడ్లువిద్యవైద్య సదుపాయం వంతెనలు కలవాట్లు చెక్‌డాములు ఏర్పాటుచేయాలనిఆయన తెలిపారు. కొమ్మిశెట్టి బాలకృష్ణ న్యాయవాది మాట్లాడుతూ మారుమూల గ్రామాల గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని. అదేవిధంగా గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యతోపాటు ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపిఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు. ఐటిడిఎ పరిపాలన అధికారి డిఎన్విరమణ.ఎస్ఓ.టిమార్తమ్మ, పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏపిడి ఉపాధి జి.శ్రీనివాసరావు.పిహెచ్ఓ చిట్టిబాబు. గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్, ఎంపీడీవోలు హరికృష్ణ. వీర కిషోర్, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, ఏడి & హెచ్ఓ జి.శిరీష, డిడి కార్యాలయం సూపర్డెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, సాయి సతీష్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖండవల్లి అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

– ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు

పెరవలి, మేజర్ న్యూస్ : తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆగస్టు 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఖండవల్లి అంగన్వాడి సెంటర్లలో ప్రజాప్రతినిధులతో పిల్లల తల్లిదండ్రులతో గర్భిణీలు బాలింతలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పెరవలి అంగన్వాడి సూపర్వైజర్ బాల సరస్వతి మేజర్ న్యూస్‌కి తెలియజేశారు. ఆగస్టు 3 వ తేదీ శనివారం ఖండవల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఈ విధమైన సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండవల్లి ఎంపిటిసి వనచర్ల దివ్య మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే కలిగే రోగ నిరోధక శక్తిని తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బాల సరస్వతి తోపాటు ఎంపీటీసీ వనచర్ల దివ్య, ఏఎన్ఎంలు సరస్వతి, రాణీరత్నకళ, హెల్త్ అసిస్టెంట్ రాణి, నాయకులు రెడ్డి సత్యనారా యణ, సానబోయిన హనుమంతు, కడలి సత్యనారాయణ, మొల్లేటి శ్రీనివాసరెడ్డి పార్థసారథి,బొక్క రాంబాబు అంగన్వాడీలు పాల్గొన్నారు.

నల్లాకులవారిపాలెం అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

పెరవలి, మేజర్ న్యూస్ : నల్లకులవారిపాలెం గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఆగస్టు 3 వ తేదీ శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్నఅంగన్వాడి విజయలక్ష్మిమాట్లాడుతూ తల్లిపాలు చాలా బలవర్ధకమైనవి ఈ పాలు తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని అలాగే తల్లికి బిడ్డకు అవినాభా సంబంధంఏర్పడుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక రకాలైన రోగాల నుంచి రక్షిస్తుందని చెప్పారు పోత పాలు తాగిన పిల్లల్లో కంటే తల్లిపాలు తాగిన పిల్లల్లో ఐక్యూ లెవెల్స్ ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఉప్పులూరి శ్రీనివాస్, ఏఎన్ఎం రామలక్ష్మి, ఎమ్మె ఎల్ హెచ్ పి రాణి, ఆశవర్కర్ కేఎల్ సుశీల, పివి రమణగర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

జనసంహిత సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జన సంహిత సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల అవగాహన సదస్సులో జిల్లా కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ చెరుకూరి రఘుపతి వసంత కుమార్, మెంబర్ చక్క సుశీ, కన్స్యూమర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. సూర్యనారాయణ మూర్తి, సెక్రటరీ ఎం. భాస్కర్ జన సంహిత అధ్యక్షులు న్యాయవాది కొనగాల శ్రీరామచంద్రమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల దొరబాబు, జన సంహిత సభ్యులు పాబోలు కృష్ణ, సిహెచ్ అనిల్ కుమార్ , అనూష, జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ మాదాసు సీతా రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ ఫోరం అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి కొనుగోలుపై తగిన రసీదు పొందవలసిందిగా చెబుతూ వినియోగదారుల చట్టం మీద అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. జన సంహిత సంఘం అధ్యక్షులు కొనగాల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు చట్టం మీద అవగాహన పెంచుకునితెలివైనవిక్రయిదారుగా వ్యవహరిం చాలని సూచించారు. చెక్క సుశీ మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై అవగాహన మీకు భద్రత కల్పిస్తుంది అని సూచించారు. కన్స్యూమర్ ఫారం ప్రెసిడెంట్ రఘుపతి వసంత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై అవగాహన తెచ్చుకుంటే వ్యవస్థలో ఏ స్థాయికి అయిన వెళ్లి పోరాడగలమని ఆయన అనుభవంలో ఉన్న కేసులను ఉదహరిస్తూ తెలియజేశారు. తుమ్మల దొరబాబు మాట్లాడుతూ చట్టాల మీద అవగాహనతో పాటు సేవాతత్పరత కూడా అలవర్చుకోవాలని సూచించారు.

మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంఘం, పెద్దాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దాపురం కోర్టు పరిధిలో గల కాంద్రేగుల, భావవరం గ్రామాలలో మెడికల్ క్యాంప్‌లు శనివారం నిర్వహించారు. ఈ క్యాంప్ నందు గ్రామ ప్రజలకు కొన్ని రకాల టెస్టులు చేసి, మందులు, ట్యానిక్‌లు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు బలానికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు మడికి రాంబాబు, రోటరీ క్లబ్ అధ్యక్షులు పైడిపల్లి సూర్యనారాయణమూర్తి, ప్యానల్ లాయర్లు ప్రభూజీ, సోషల్ వర్కర్లు అప్పలకొండ, పారాలీగల్ వలంటీర్లు, వైజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ఉచిత దంత వైద్య శిబిరం మరియు దంతాల ఆరోగ్యం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. పెదపూడి, కరకుదురు కైకవోలు గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సుమారు 160 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు, ఆయుష్ డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ కోరా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, పేష్టులు, బ్రష్ లు అందచేశామని తెలిపారు.పిల్లలందరికి ఈ సంధర్భంగా దంతాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త లను విపులంగా వివరించామని అన్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పైలట్ ప్రాజెక్ట్ గా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ నీలిమ, ఎమ్ఈఓ సివి వి సత్యనారాయణ, హెచ్ ఎమ్‌లు కె.సత్యనారాయణ, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, కాకినాడ ఐడిఎ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్ర కాలువ ఉధృతికి మృత్యువాత పడిన వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక చేయూత

– మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా రు. 4 లక్షల చెక్కు అందచేత

నిడదవోలు, మేజర్ న్యూస్ : ఇటీవల జూలై నెలలో భారీ వర్షాలు కారణంగా నిడదవోలు నియోజకవర్గం తీరుగూడెం గ్రామంలో మత్స్య కారుడు ఘంటసాల వెంకటేశు ఎర్రకాలవ ఉధృతికి మరణించడం దురదృష్ట కరమని, రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేషియాగా రు. 10 లక్షలు మంజూరు చెయ్యడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇందులో భీమా పథకం ద్వారా రు. 5 లక్షలు, మత్స్యశాఖ ద్వారా రు. 5 లక్షల మృతుని కుటుంబానికి ఎక్స్గ్రేషియా మంజూరు అయినట్లు పేర్కొన్నారు. కుటుంబ పోషణకు ప్రధాన యజమాని ఘంటసాల వెంకటేష్ మరణించడం వలన వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే దృక్పథంతో శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ఘంటసాల వెంకటేష్ సతీమణి ఘంటశాల పాపాయమ్మకు మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వ నిధుల నుంచి రు. 4 లక్షల రూపాయల చెక్ ను అందజేసారు. ఈ కార్యక్రమంలో కలక్టర్ పి. ప్రశాంతి, ఇన్చార్జి జెసి జి నరసింహులు, జిల్లా మత్స్య శాఖ అధికారికెవికృష్ణా రావు,పాల్గొన్నారు.

ఉత్తమ విద్యను అందించి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతాం

– ఎంఈఓ సత్యనారాయణ దొర

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి ఉత్తమ విద్యను అందించి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపడం జరుగుతుందని ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి కె వి వి సత్యనారాయణ దొర అన్నారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాల యంలో ఆయన ఎం ఈ ఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల విద్యా శాఖలోప్రధాన సమస్యలు పై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. చాలా పాఠశాలలో సింగిల్ టీచర్ పని చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని పిల్లలు తక్కువ ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నచోట గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారి వారి దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాలుమేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలానే పేజ్ టు లోసెనక్షన్ ఆయన పాఠశాలకునిధులు మంజూరైన వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు రెగ్యులర్గా పాఠశాలకు వెళ్లేలా, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి డైరీలు లెసన్స్ లు ప్రిపేర్ చేసి ఉన్నతమైన విద్యను అందించేలా ఆ దిశగా రానున్న హెచ్ఎంలు సమావేశాల్లో సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంఈఓ 2 సూరయ్య రెడ్డి తో కలిసిప్రతి పాఠశాలకు వెళ్లి విజిట్ చేసి మండలాన్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్లి క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇచ్చే లాగా తమ వంతు కృషి చేయడం జరుగుతుందని సత్యనారాయణ దొర అన్నారు. అలానే మండలంలో ఐదవ తరగతి చదువుతున్న పిల్లలందరికీ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి నవోదయ కోచింగ్ ఇచ్చి మండలం నుండి ఎక్కువ శాతం లో విద్యార్థులునవోదయ కు ఎంపిక అయ్యేలా కృషి చేస్తామన్నారు. 2025– 26 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇస్తామన్నారు. విద్యార్థులు హైయెస్ట్ ర్యాంకు సాధించడంతోతద్వారా త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యేలా కృషి చేస్తానని సత్యనారాయణ దొర వెల్లడించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఎంఈఓగా పనిచేస్తున్న రాంబాబు కొయ్యూరు ఎంఈఓగా వెళ్లారు. ఇన్చార్జ్ ఎం ఈ ఓ రాంబాబు, ఎంఈఓ 2సూరయ్య రెడ్డి ఉన్నారు.

వర్గీకరణతో ఎంఆర్పీఎస్ సంబరాలు..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకుడు అనంతారపు రాజు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం సుమారుగా 30 సంవత్సరాల నుండి మాదిగల హక్కుల కోసం పోరాటం చేస్తూ దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జీల ధర్మాసనం వర్గీకరణ అనుకూలంగా తీర్పు వెలువడిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం, మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగాలకు ఈ విజయం అంకితమని అన్యాయంపై న్యాయం ఎప్పుడూ గెలుస్తాదని ఈ పోరాటం తార్కానమన్నారు. మనం చేసే పనిలో ధర్మముంటే ఆ ధర్మమే మనం గెలిపిస్తుందని అంతటి చారిత్రక తీర్పుకు సహకరించిన ప్రధాని మోడీకి గతంలో వర్గీకరణ చేసి మాదిగ జాతికి న్యాయం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి ఘన విజయం అందించిన మందకృష్ణ మాదిగ కోటి మంది మాదిగల జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడుగా జాతి ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకాడ నాగేశ్వరావు వంగలపూడి నాగబాబు,కొమ్ము కూరి రాజేష్ గుల్ల చిన్న ఇస్నాపల్లి లోవరాజు, వంగలపూడి చిన్న, పలివెల దొరబాబు, విప్పర్తి చిన్న కొల్లి ఏసుబాబు విప్పర్తి వెంకన్న మరియు లింగంపర్తి బాబు జగజీవ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద బ్రహ్మదేవంగ్రామంలో దళిత యువకునిపై దాడి

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెదబ్రహ్మదేవములో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన చాపల అజయ్ కుమార్, కాపు కులానికి చెందిన చక్ర లక్ష్మి చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆగస్టు ఒకటి సాయంత్రం 6 గంటల సమయంలో చక్ర లక్ష్మీ కాలేజీ అయిపోయిన తర్వాత అజయ్ కుమార్ తో కలిసి బయటికి వెళ్లింది రాత్రి చాలా సమయం గడిచిపోవడంతో చక్ర లక్ష్మి ఇంటికి వెళితే పెద్దలు ఏదైనా చేస్తారని భయపడి వెళ్లడానికి నిరాకరించడంతో,అజయ్ కుమార్ తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. రెండో తారీకు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చక్ర లక్ష్మిని ఒప్పించి, ధైర్య,వారి ఇంటి వద్ద దింపాడు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కుర్రవాడితో రాత్రంతా ఇంటికి రాకపోవడంతో లక్ష్మి బంధువులు, తల్లిదండ్రులు ఆమెను హింసిస్తున్నారని స్నేహితుల ద్వారా తెలుసుకొని మూడో తారీకు తెల్లవారుజామున అజయ్ కుమార్ చక్ర లక్ష్మి ఇంటికి వెళ్లగా ఆమె తల్లిదండ్రులు బంధువులు అజయకుమార్ ని తాళ్ల తో బంధించి చిత్ర హింసలకు గురిచేయటమే కాకుండా అడ్డుకొన్న బందువులను కూడా కొట్టి గాయపర్చారు. భంది గా ఉన్న అజయ్ ను విడిపించిన పోలీసులు మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్య సామాన్య ఆసుపత్రి కి తరలించారు. ఆసుపత్రిలో బాధితుని ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్స్ తో మాట్లాడిన పిట్టా వర ప్రసాద్, బాధితుడినుండి వివరాలు అడిగి తెలుసు కొన్నారు. క్షత గ

9న విభిన్న ప్రతిభావంతుల శిబిరం - కమీషనర్

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గల స్థానిక మున్సిపల్ సెంటర్ సమీపంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఈ నెల 9వ తేదిన విభిన్న ప్రతిభావంతుల శిబిరం నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు, యుడిఐడి కార్డు జెరాక్స్, 40శాతం వైకల్యం, బ్యాటరి ఆపరేటింగ్ సైకిల్ కోసం 80శాతం వైకల్యం ధృవీకరించే పత్రాలను తీసుకురావాలని తెలిపారు. రేషన్ కార్డు, ఆదాయ ధృవపత్రం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జెరాక్స్, రెండు ఫోటోలు, చిరునామా రుజువు చేసే రేషన్ కార్డు కాపీ, ఐడి కాపీలతో హాజరు కావాలని కమీషనర్ తెలిపారు.

రూ.2.24 లక్షలు శృంగార వల్లభ స్వామి ఆదాయం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,40,120/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.64,745/-లు, కేశఖండన ద్వారా రూ.3,800/-, తులాభారం ద్వారా రూ.150/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.15,390/- మొత్తం రూ.2,24,205/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పర్యాటకులని ఆకర్షించే విధంగా కడియపు లంక నర్సరీ

- ఏకో పార్క్, కాటేజేస్ నిర్మాణం
- వేమగిరి - కడియాపు లంక బోటింగ్ సౌకర్యం
- నర్సరీ నుంచి నర్సరీకి నడక మార్గం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తాం
- మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : కడియం నర్సరీలను పర్యటక పరంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయడం తద్వారా అదనపు ఆదాయతో పాటు సేవా రంగంగా గుర్తింపు తీసుకుని రావడం జరుగుతుందని రాష్ట్ర పర్యటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం ప్రస్తుతానికి జిల్లా కలెక్టర్ కార్యాలయసమావేశ మందిరంలోకడియం నర్సరీ పర్యాటకంగా అభివృద్ధిపై నర్సరీ అసోసియేషన్ సభ్యులతో మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతోకలసి సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, కడియంనర్సరీలలో కొనుగోలుచేసేవారికంటే వీక్షించడా నికి ఎక్కువ మందివొస్తూఉండడంజరుగుతోందన్నారు.ఆ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునీ, ఆకర్షణ కేంద్రంగా తీర్చి దిద్దాలంటే అదనపు సౌకర్యాలు కల్పించి పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం చెయ్యాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వము సిద్ధంగా ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పూల నుంచి సుగంధ పరిమళం కలుగచేసే సుగంధ ద్రవ్యాలు తయారు చేసే పద్ధతి అభివృద్ధి చేయడం నర్సరీ యాజమాన్యాలు ముందుకు రావాలని తెలియ చేశారు. ఈప్రాంతంఅభివృద్ధిలోరహదారుల నిర్మాణం అత్యంత ప్రధానమైనదని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందుకోసం నర్సరీ యాజమాన్యాలు ఆక్రమణలు తొలగింపు విధానం లో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం అడుగులు వేద్దాం అని మంత్రి పిలుపు నిచ్చారు. కడియం నర్సరీలు పర్యాటక కేంద్రంగా, ఆర్థిక పరిపుష్టి వనరుగా రూపుదిద్దే చక్కటి అవకాశం ఉందని జిల్లా కలక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చక్కటి ఆదరణ కలిగిన నర్సరీ లను మరింతగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేసుకుని ప్రతిపాదనకు ప్రణాళిక రూపొందించడం జరుగుతోందని అన్నారు. బోటు షికారు, ఏరియల్ సర్వే కేబుల్ కార్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక గంట రెండు గంటల పాటు అక్కడ గడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాటేజస్ నిర్మాణాలు చేపట్టి ఒకటి రెండు రోజులు ఉండేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. 200 ఎకరాల స్థలంలో కెఫ్టెరియా, ఆర్టిస్టిక్ ప్రదర్శన ఏర్పాటు ఆలోచన చేయనున్నట్లు పేర్కొన్నారు. కడియం నర్సరీలు ఆధ్వర్యంలో ఎఫ్‌పీవోలుగా గుర్తింపు తీసుకుని రావడం ద్వారా వారు రూపొందించే ఉత్పత్తులకి అంతర్జాతీయ గుర్తింపు సాధ్యం అవుతుందన్నారు. శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, కడియం నర్సరీలకు అంతర్జాతీయ గుర్తింపు ఉన్నా సరైన ప్రోత్సాహం లభించడం లేదని పేర్కొన్నారు.

అదే సమయంలో కడియం నర్సరీ యాజమాన్యాలు ఆక్రమణలు తొలగింపు కోసం ప్రభుత్వానికి సహకారం ఇవ్వవలసిన అవసరం ఉందని కోరారు. నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణ మాట్లాడుతూ, కడియం నర్సరీలు పర్యటక రంగం ద్వారా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కడియం నర్సరీలు అనుసంధానంగా రహదారుల అభివృద్ధి, పొట్టిలంక వరకూ నిర్మాణం చేపట్టాలని కోరారు.బ్యాంకర్లు కడియం నర్సరీలు పట్ల కొంచెం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు.ఈ సమావేశంలో ఇన్చార్జి జెసిజి నరసింహులు, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు, పలువురు నర్సరీ యాజమాన్యాలు, అసోసియేషన్ ప్రతినిధులు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ సెంటర్‌లో పారిశుద్ధ్యం అధ్వాన్నం

సామర్లకోట, మేజర్‌న్యూస్ : సామర్లకోట పట్టణంలో పారిశుధ్య అధ్వానంగా తయారవడంతో ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పట్నంలో ఒకవైపు ఎటు చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలతో దృశ్యాలు కనబడుతున్నాయి. సామర్లకోట స్టేషన్ ప్రధాన కూడలిలో బీమాస్,యతి హోటల్‌ల వద్ద ఎటు చూసినా అపరిశుద్ధ్యం దుర్గంధంతో ఆ ప్రాంతాలు నిండి ఉన్నాయి. ప్రధాన రహదారుల్లోనే పారిశుధ్య నిర్వహణ ఇలా ఉండడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించకపోవడం మరియు పలువురు మున్సిపల్ అధికారులు తీరుపై విమర్శలు చేస్తున్నారు.

సామర్లకోట స్టేషన్ సెంటర్లో ఒకవైపు రైల్వే జంక్షన్ మరియొక వైపు బస్ కాంప్లెక్స్ ఎదురెదురుగా ఉండడంతో నిత్య ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది అయితే ఈ ప్రాంతంలో అపారిసిద్ధ్యం దర్శనమిస్తుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. స్టేషన్ సెంటర్లో ప్రధానంగా డ్రైనేజీలు ఆక్రమించి షాపులు ఏర్పాటు చేసుకోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. స్టేషన్ సెంటర్లో ప్రధానంగా అనేక వాటర్సు టీ స్టాల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో లాడ్జిలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో సరైన శుభ్రత పాటించకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పేరుకే కమిషనర్ మార్నింగ్ వాక్‌లి మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న రామారావు మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని ఇటీవల ప్రచారం ఎక్కువగా జరుగుతుంది. ఈయన మున్సిపల్ కమిషనర్ జె ఎస్ రామారావు. ఒకవైపు సానిటరీ ఇన్స్పెక్టర్గా విధులు గతంలో నిర్వహించి పదోన్నతి పై సామర్లకోట మున్సిపల్ కమిషనర్ గా ఏడాదికాలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే సామర్లకోటకు ప్రధాన సెంటర్ అయినా స్టేషన్ సెంటర్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారై ఈగలు దోమలుతో ప్రజల అనారోగ్యాలు పాలవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ రామారావు చొరవ తీసుకొని స్టేషన్ సెంటర్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించి ప్రజల ఆరోగ్యం రక్షించాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో శనివారం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 7.6 మి.మీ., తుని 17.2 మి.మీ., రౌతులపూడి 21.4 మి.మీ., శంఖవరం 17.0 మి.మీ., ఏలేశ్వరం 28.2 మి.మీ., జగ్గంపేట 12.4 మి.మీ., కిర్లంపూడి 22.6 మి.మీ., ప్రత్తిపాడు 19.8 మి.మీ., తొండంగి 21.2 మి.మీ., పెద్దాపురం 33.8 మి.మీ., గండేపల్లి 22.4 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కోనసీమ జిల్లా డి.ఎం.హెచ్.ఓ దుర్గారావు దొర

అంబాజీపేట, మేజర్‌న్యూస్ : ప్రస్తుత వాతావరణ ప్రభావంతో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డా.అంబేద్కర్ కోనసీమ జిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారి ఎం.దుర్గా రావు దొర అన్నారు. శనివారం ఆయన మండలంలోని గంగలకుర్రు అగ్రహారం శివారు జై భీంకాలనీలోసంభవించినడెంగ్యూ జ్వర భాదితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం సీజనల్ జ్వర కేసులు జిల్లాలో 80 వరకు ఉన్నాయన్నారు. డెంగ్యూ కేసులు జనవరి నుండి జూలై నెలాఖరుకు 24 కేసులు నమోదయ్యాయన్నారు. స్థానిక జై భీం నగరవాసి తమ బంధువుల ఆరోగ్యపరస్థితిపై తిరుపతి వెళ్లిందని ఆమెకు డెంగ్యూ సోకగాస్విమ్స్ ఆసుపత్రిలోతగినపరీక్షలు చేయించుకొని వచ్చిందని, స్థానికంగా ఆమెకు పి.హెచ్.సి, సిబ్బంది వైద్య సేవలు అందించగా పరిస్థితి అదుపులో ఉందన్నారు. అయితే మరో డెంగ్యూ కేసు బయటపడటం ఆమె అమలాపురంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు.

ఈ పరిస్థితులలో తమ సిబ్బంది ఆధ్వర్యంలో 50 ఇళ్లు ఒక యూనిట్‌గా తీసుకొనిఅన్నిరకాలనివారణాచర్యలు తీసుకుంటున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 56 సాధారణ జ్వర కేసులు నమోదయ్యాయన్నారు. అలాగే ఆడిషనల్ డిఎం హెచ్ఓ భరతలక్ష్మి పరిశీలించి, బాధితురాలివివరాలనునమోదుచేసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలోసర్పంచ్‌దొంగనాగేశ్వరరావు,వైద్యాధికారిణి వి.గౌతమి, ఈఓపీఆర్డీ బి.మమత, ఉప సర్పంచ్ బంధన రాంబాబు.ఎన్.వి.రామారావు,సీహెచ్ఓ బి.అప్పారావు, పీహెచ్ఎన్ రత్నకుమారి, హెల్త్ సూపర్వైజర్లు జేవీవీ.ప్రసాద్, జీవీఆర్. ప్రసాద్, కె.దుర్గారావు, పంచాయతీ కార్యదర్శి రాయి ఏడుకొండలు చంటి, ఎఎన్ఎం కె.బాలరాజేశ్వరి, ఆశాలు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అల్మోస్ట్ సంస్థ సహకారంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం జిల్లా దివ్యాంగుల వయోవృద్ధుల సహకార సంస్థ సహాయ సంచాలకులు పాఠం శెట్టి నారాయణమూర్తి పర్యవేక్షణలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు అవసరమైన బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, సంఖకర్రలు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు తదితర ఉపకరణాలు, ఆర్టీసీ బస్సు పాస్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో పాల్గొన్న దివ్యాంగులు అందరికీ భోజన సదుపాయం కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలోని సామాజిక సేవా దృక్పథంతో రాష్ట్రంలోని అన్ని రకాల దివ్యాంగులకు చేయూతనివ్వాలి అనే సంకల్పంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 రూపాయలను పెన్షన్ 6000 రూపాయలు చేయడమే కాకుండా మంచంపై ఉన్న వారికి 10,000 నూటికి నూరు శాతం వికలాంగత్వం ఉన్నవారికి 15000 కూడా అందించడం జరిగిందని ఈరోజు దివ్యాంగుల ఉపకరణాల నిమిత్తం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి వారికి కావలసిన ఉపకరణాలు బ్యాటరీ ట్రైసైకిళ్లు ట్రై సైకిల్లు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు అందించేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వీరందరికీ తగిన పరీక్షలు చేసి వారికి కావలసిన ఉపకారణములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తొందరలోనే వారికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, అత్తులురి నాగబాబు, జడ్పిటిసి వమ్మి బిందు మాధవి, ఎస్సీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఉమా మనోవికాస కేంద్రం డైరెక్టర్ పెద్దిరెడ్డి, జీను మణి బాబు, జగ్గంపేట ఎండిఓ వసంత్ కుమార్, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ - సిపియం నాయకులు శేష బాబ్జీ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ తీవ్ర అన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జీ అన్నారు. సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన యాసలపు సూర్యారావు భవనంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శేషబాబ్జీ పాల్గొని మాట్లాడుతూ 46లక్షల కోట్ల బడ్జెట్‌లో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు కేంద్రంలో బిజెపి అన్యాయం చేసిందని, కార్పోరేట్ సెక్టార్ల నుండి నామమాత్రమే పన్నులు వసూలు చేస్తున్న కేంద్రం, పేదలు, మధ్య తరగతి నుండి ఎక్కువ భాగం పన్నుల రూపంలో వసూలు చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రావడానికి బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ప్రధాన పాత్ర పోషించాయని, బీహార్ రాష్ట్రానికి ఎటువంటి షరతులు లేకుండా 58వేల కోట్లు కేటాయిస్తే, ఆంధ్రప్రదేశ్‌కి 15వేల కోట్లు అప్పుగా ఇచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు బడ్జెట్‌లో మంచి కేటాయింపులు జరిగాయని ఎలా చెప్పగలుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిన బడ్జెట్‌ను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కరణం ప్రసాదరావు, సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, గడిగట్ల సత్తిబాబు, డి.కృష్ణ, సత్యనారాయణ, అరుణ, నరసింహమూర్తి, సుబ్బలక్ష్మి, మరిడయ్య, సత్యనారాయణ, గునూరి రమణ, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

- ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో పిఎం జన్మన్ స్కీంలో మంజూరైన గృహాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు చర్యలు చేపట్టాలని ఎంపిడివో యాదగిరీశ్వరావు ఆదేశించారు. అలానే పిఎం గ్రామీణ స్కీంలో మంజూరైన ఇంటి నిర్మాణదశలు గుర్తించాలన్నారు. లబ్దిదారులు ఇల్లు పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల పరిషత్ సమావేశం హాలు నందు శనివారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

పరిమితి మించి పిల్లలు తీసుకెళ్తున్న 50 ఆటోలపై కేసులు నమోదు

- సుమారు మూడు లక్షల అపరాధ రుసుము వసూలు
- డి టి వో కృష్ణా రావు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ప్రస్తుత 2024 విద్యా సంవత్సరము ప్రారంభము కావడంతో స్కూల్ పిల్లలు వారికి సంబంధించిన స్కూల్ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించడం జరుగుతున్నదని, అటువంటి వారిపై 50 కేసులు నమోదు చేయడమే కాకుండా సుమారు 3 లక్షల రూపాయల అపరాధ రుసుము వసూలు చేసినట్లు జిల్లా రవాణా అధికారి కె ఎస్ ఎమ్ వి. కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో పలు ప్రతికూల వార్తలు నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆటోల వెనుకటి భాగంలో స్కూల్ బ్యాగ్స్ పెట్టే స్థలంలో ఆటో డ్రైవర్లు స్కూల్ పిల్లలను కూర్చోబెట్టి నడపడం వలన మరియు పరిమితికి మించి స్కూల్ పిల్లలను తీసుకొని వెళ్తుండడంతో అటువంటి ఆటోలు ప్రమాదాలకు కారకంగా మారుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ కి పిల్లల్ని తీసుకుని వెళ్ళే ఆటోలపై శ్రద్ధ వహించి ఏవరైన మోటారు వాహనాల చట్టాల ఉల్లంఘన కు పాల్పడినా , నియమ నిబంధనలు పాటించని వాటిని కనుగొనబడిన జిల్లా లోని మోటార్ వాహనముల తనిఖీ అధికారులు కేసులు నమోదు చేయడం జరుగుచున్నదనీ తెలిపారు..అందులో భాగంగా, యిప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 50 కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.2,87,700/- అపరాధ రుసుం వసూలు వసూలు చేయడం జరిగినదని తెలిపారు. తల్లితండ్రులు కూడా వారి పిల్లల్ని పంపే ఆటో లలో పరిమితికి మించి పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి కృష్ణారావు కోరారు.

రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కులు కోసం పోరాడాలి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఆదివాసి పోరాట యోధుడు, ఆదివాసి ముద్దుబిడ్డ,భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో గిరిజన హక్కులకై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, అన్నారు,సున్నం రాజయ్య 4వ వర్ధంతి వేడుకలు సీపీఎం మండల నాయకులు పి పాపారావు అధ్యక్షతన స్థానిక ప్రజాసంఘాలు కార్యలయంలో శనివారం నిర్వహించారు,రాజయ్య చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు, ఆదివాసీ సంఘాలు,సీపీఎం నాయకులు కొండ్ల సూరిబాబు,కె జగన్నాధం తదితరులు మాట్లాడుతూ, సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై అధికారులపై మిలిటెంట్ పోరాటాలు చేశారని,భద్రాచలం మాజీ శాసన సభ్యులు ముర్ల యర్రయ్యరెడ్డి కుంజా బొజ్జి గార్ల వారసత్వాన్ని కొనసాగించే విధంగా తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు,ఆదివాసుల కోసం పోరాడారని గుర్తు చేశారు, అదేవిధంగా తునికాకు బోనస్ అలాగే అధిక ధర చెల్లించాలని,పోలవరం నిర్వాసితుల తరపున పోరాటాలు చేసి, నిర్వాసితులను సంఘటితం పరచడం కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఘనత రాజయ్యదని అన్నారు,అలాగే ఏజన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న ఆదివాసి ప్రజానికానికి అండగా వారి హక్కుల రక్షణ కోసం వాటి అమలు కోసం ప్రజా పోరాటాలు చేస్తూనే , అసెంబ్లీలో సైతం గలం వినిపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు,వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి ఆదివాసి యువత,ఆదివాసుల ఉనికి, అస్తిత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ, పోత్తూరు సత్యనారాయణ, రాంబాబు,ఎం రమేష్., రామరాజు,టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముంబై నగరంలో స్వామిజీ చాతుర్మాస్య దీక్ష

కాకినాడ, మేజర్‌న్యూస్ : ఉత్తరాధిమఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామిజీ యాబైరోజుపాటుముంబై నగరంలోవున్న ఉత్తరాదిమఠంలో చాతుర్మాస్య దీక్ష ను కోనసాగిస్తారని మాధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్ తెలిపారు.ఈ చాతుర్మాస్య దీక్షా మరియు పూజా కార్యక్రమాలు నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేసారు. స్వామిజీ 27వ దీక్షా కార్యక్రమాన్నిప్రారంబించారనిస్వాగతవేడుకలు సంప్రదాయ రీతిలో నిర్వహించి భక్తులందని ఆశ్చర్యచకితులు చేసారనడంలో సందేహంలెదన్నారు.ముంబై ఉత్తరాదిమఠాధికారి సుధా పండితులు మాహులి ఆచార్‌స్వీయపర్యవేక్షణలోచేసినఏర్పాట్లుపట్ల పండితులు, భక్తులు,శిష్యులుఅందరూసంతృప్తినివ్యక్తంచేస్తున్నారని తెలిపారు. ఉడిపి సిరూర్ మాఠాధిపతులు శ్రీవేదవర్ధన తీర్థులు కూడా ఇదే ప్రాంగణంలో చాతుర్మాస్య దీక్షను కొనసాగించడం అదృష్టంగా ప్రస్తావించారు.మరోక విషేషం ఎమిటంటే శ్రీసత్యాత్మతీర్థ స్వామిజీ ఇక్కడే జన్మించారు.విద్యాభ్యాసంకూడా ఇదేప్రాంగణంలోజరిగింది ఇంతటి మహిమాన్వితమైన ప్రాంతాన్ని మనమందరము తప్పక దర్శించుకొని ధన్యులవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ప్రతీ రోజూ పండితులచే ప్రసంగాలు అనంతరం స్వామీజీల ఆధ్యాత్మీక ప్రవచనాలు ఉంటుందన్నారు. ప్రతిరోజు సంస్థానపూజ నిర్వహిస్తు బ్రహ్మకరార్చిత శ్రీమూలరామదేవుళ్ళను భక్తులకుదర్శనభాగ్యం కల్పిస్తారని వివరించారు. దేశం నలుమూలలనుండి వచ్చే భక్తులకు వసతి సదుపాయం కల్పిస్తున్నారని ఈవిషయాన్ని వివిధ మధ్వ వాట్సాఫ్ గ్రూపులలో పోస్టు చేసారని ప్రస్తావించారు.ఇద్దరు స్వామిజీల చాతుర్మాస్య దీక్షా పూజాకార్యక్రమాలను కనులారా చూసి తరించాల్సిందిగా విజ్ఞప్తిచేసారు.సందేహాలు వున్నయడలఆయా ప్రాంతాలలోవున్నసుధాపండితులనుండిఅడిగి తెలుసుకోవాల్సిందిగా కోరారు.

సమ సమాజం కోసం విద్యార్థులు పాటుపడాలి

- సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలని సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక వి.ఎస్.ఎం. కళాశాల సెమినార్ హాలులో మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు నివారణ పై జరిగిన సదస్సులో న్యాయమూర్తి ప్రసంగించారు. విద్యార్థి దశలో యువత పెడత్రోవపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు పడే కష్టాలను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి వాడకం తో ఆరోగ్యాలు పాడు చేసుకోవడమే కాకుండా హింసకు కూడా పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. చిన్న చిన్న తగాదాలకు కూడా కోర్టులను ఆశ్రయిస్తున్నారని దీంతో కోర్టులలో కేసుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని, రాజీమార్గమే